ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
మంగళవారం 30 డిసెంబరు 2025 www.prajaswaramdailly.com 4 pm

# తిరుమల శ్రీవారి దర్శనంలో తెలంగాణ సీఎం రేవంత్

**తిరుమల, ప్రజాస్వరం**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడి కుటుంబ సభ్యులతో కలిసి వేకువ జామునే శ్రీవారిని దర్శించుకున్నారు. సోమవారం రాత్రే తిరుమలకు చేరుకున్న ముఖ్యమంత్రి కుటుంబానికి ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా స్వాగతం పలికారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఇతర అధికారులు సీఎంకు ఘనంగా స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు ఆశీర్వచనం చేసి సీఎం కుటుంబానికి తీర్థప్రసాదాలు అందజేశారు.





# శంషాబాద్ విమానాశ్రయానికి పొగమంచు ఎఫెక్ట్

శంషాబాద్ , ప్రజాస్వరం
శంషాబాద్ విమానాశ్రయానికి పొగమంచు ఎఫెక్ట్ తగిలింది. ఢిల్లీ, చండీగఢ్, విశాఖ వెళ్లే విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. భారీగా మంచు కప్పేసింది.

# 2025 నాకు కలిసి రాలేదు

**ఎన్నో కుట్రలు, కష్టాలు, సవాళ్లను ఎదుర్కొన్నా**

**జాగృతి అధ్యక్షురాలు కవిత**



**హైదరాబాద్,ప్రజాస్వరం**
2025 సంవత్సరం నాకు కలిసి రాలేదని జాగ్రుతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఈ ఏడాది ఎన్నో కుట్రలు, కష్టాలు, సవాళ్లను ఎదుర్కొన్నా నని అన్నారు. కానీ లాస్టుకు నాపై కుట్రలు చేసే వాళ్లే గెలిచారని తెలిపారు. అందుకే వాళ్లు ఇంకా పార్టీలో ఉన్నారు, నేను మాత్రం బయట ఉన్నానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ లో ఓ వర్గం నాకు వ్యతిరేకంగా పని చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. నేను ఏ తప్పు చెయ్యలేదు, కాబట్టి నేను ఎవరికీ భయపడను అని తెలిపారు.



# ఘనంగా వైకుంఠ ఏకాదశి

**ఉత్తర ద్వారం గుండా వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్**

**స్వామి కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి**

**మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి..**

**మెదక్ డిసెంబర్ 30 (ప్రజా స్వరం)**
వేంకటేశ్వర స్వామి కృపతో రాష్ట్ర ప్రజలు అందరు సుభిక్షంగా ఉండాలని మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం మెదక్ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ కోదండ రామాలయంలో ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం స్వామివారి పల్లకి సేవలో భక్తులతో కలిసి పాల్గొని పల్లకి మోశారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉంది అన్నారు. ప్రజలందరికి వైకుంఠ ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపతో రాష్ట్ర జలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోదండ రామాలయం, వెంకటేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షులు బండ నరేందర్, కంచి మధుసూదన్, మెదక్ మార్కెట్ మాజీ చైర్మన్ కృష్ణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు ఆర్కె శ్రీనివాస్, వంజరి జయరాజ్ ,మాయ. మల్లేశం, నాయకులు లింగారెడ్డి, మహిపాల్ రెడ్డి, మోహన్ నాయక్, శ్రీను నాయక్ ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం..

**ఏడుగురు మృతి .. 11 మంది పరిస్థితి విషమం**

**ద్వారహత్ మీదుగా రాంనగర్‌కు వెళ్తుండగా లోయలో పడిన బస్సు**



**ఉత్తరాఖండ్, ప్రజాస్వరం**
ఉత్తరాఖండ్ అల్మోరా జిల్లాలోని శిలాపానీ ప్రాంతంలో మంగళవారం తెల్లవారుజామున ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ప్రమాదవశాత్తూ లోయలో పడిపోయింది . ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందగా.. మరో 11 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు పేర్కొన్నారు. అయితే ప్రమాదం జరిగిన లోయ ప్రదేశం ఇబ్బందికరంగా ఉండడం, వాహనం కింద బురద పేరుకుపోవడంతో అందులో ఇరుక్కుపోయిన వారిని బయటకు తీయడం కష్టంగా మారిందన్నారు. స్థానికుల సహాయంతో క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలిస్తున్నట్లు తెలిపారు. బస్సు ద్వారహత్ మీదుగా రాంనగర్ కు వెళ్తుండగా అదుపుతప్పి లోయలో పడినట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించామన్నారు.

# నాచారంలో ఇంటి యజమాని హత్య.. వీడిన మిస్టరీ

**గోదావరిలో లభ్యమైన మృతదేహం**





**నాచారం, ప్రజాస్వరం**
: ఇల్లు అద్దెకు ఇచ్చిన యజమాని సుజాత(65)ను బంగారం కోసం హత్య చేసిన కేసును నాచారం పోలీసులు ఛేదించారు. నిందితుడు అంజిబాబును తీసుకువచ్చి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు వెళ్లి ఆమె మృతదేహం కోసం గోదావరిలో గాలించారు. మంగళవారం ఉదయం సుజాత మృతదేహం మామిడికుదురు సమీపంలోని అప్పనపల్లి-కె.ఏనుగుపల్లి మధ్య వైనతేయ గోదావరిలో లభ్యమైంది. నాచారం సీఐ ధనుంజయ ఆధ్వర్యంలో పోలీసులు అక్కడికి వెళ్లారు.
ఏపీలోని డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పెరవలి మండలం కొత్తపల్లికి చెందిన ఎం.అంజిబాబు డ్రైవర్ పని కోసం హైదరాబాద్ వచ్చాడు. రెండు నెలల క్రితం సుజాత ఇంట్లో అద్దెకు చేరాడు. ఈ నెల 19న రాత్రి సుజాత ను హత్య చేసి ఒంటిపై ఉన్న 11 తులాల బంగారాన్ని దోచుకున్నాడు. ఈ విషయాన్ని పెరవలి మండలం కందవల్లిలోని స్నేహితుడు యువరాజు (18), అమలాపురం మండలం వేమవరానికి చెందిన స్నేహితుడు దుర్గారావు (35)కు చెప్పి తన సొంతూరుకు వెళ్లాడు. 20న ఆ ముగ్గురూ కారును అద్దెకు తీసుకుని మల్లాపూర్ చేరుకున్నారు. మృతదేహాన్ని కారులో కోనసీమ జిల్లాలోని కృష్ణలంకకు తరలించి గోదావరిలో విసిరేశారు. మొయినాబాద్ లో ఉంటున్న సుజాత చెల్లెలు సువర్ణలత 24న సోదరి ఇంటికి రాగా.. ఆమె కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అద్దెకు ఉంటున్న అంజిబాబు కనిపించకపోవడంతో పట్టుకుని విచారించగా నేరం అంగీకరించాడు.

# బాధిత కుటుంబానికి చేయూత

మెదక్ డిసెంబర్ 30 (ప్రజా స్వరం )షార్ట్ సర్క్యూట్ కారణం గా హవేలీ ఘనపూర్ మండలం పోచంరల్ గ్రామం లో వడ్డే నాగమణి ఇల్లు కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న యంగ్ స్టార్స్ ఫౌండేషన్ పౌండర్ రాగి వనజ వారి సభ్యులతో నిత్య అవసర వస్తువులు, దుస్తులు, బ్లాంకెట్స్, ఇతర వస్తువులు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వారణాసి సౌమ్య, సంతోష్, గోవిందరాజులు, సర్పంచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్-విజయవాడ హైవేపై ట్రాఫిక్‌జామ్ ఏర్పడవద్దు

**: మంత్రి కోమటిరెడ్డి**




**హైదరాబాద్,ప్రజాస్వరం** హైదరాబాద్-విజయవాడ హైవేపై జనవరి 8 నుంచి వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుందని మంత్రి కోమటిరెడి వెంకట్‌రెడ్డి తెలిపారు. రోజుకు సుమారు లక్ష వాహనాలు ఆ మార్గంలో వెళ్తాయని, అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సంక్రాంతి నేపథ్యంలో జాతీయ రహదారులపై ట్రాఫిక్ రద్దీ నివారణకు చేపట్టాల్సిన చర్యలపై ఆయన సమీక్ష నిర్వహించారు. బుధవారం తూప్రాన్‌పేట్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తానన్నారు. ప్రధానంగా ఎల్బీనగర్, వనస్థలిపురం, హాయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో వేలాది వాహనాల రద్దీ ఏర్పడుతుందన్నారు. ఈ ప్రాంతాల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ ట్రాఫిక్‌జామ్ కావడానికి వీల్లేదన్నారు. టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా అదనపు బృందాలను ఏర్పాటు చేయాలి" అని మంత్రి ఆదేశించారు.

# జనవరి 5 వరకు అసెంబ్లీ సమావేశాలు

**జనవరి 2 నుంచి ఉభయసభలు పునః ప్రారంభం**

**హైదరాబాద్,ప్రజాస్వరం**

జనవరి 5 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిసింది. ఆ తర్వాత కొనసాగింపుపై తదుపరి బీఏసీలో నిర్ణయం తీసుకోనున్నారు. 15-20 రోజులు నిర్వహించాలని విపక్షాల డిమాండ్ చేస్తున్నాయి. జనవరి 2 నుంచి ఉభయ సభలు పునః ప్రారంభం కానున్నాయి.



నదీ జలాలపై ప్రభుత్వం పీపీటీ ఇస్తే తమకూ అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ కోరుతున్నది. బీఆర్ఎస్ హయాంలో తమకు అవకాశం ఇవ్వలేదని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. నాడు ఆఖరి నిమిషంలో అడగడంతో అవకాశం ఇవ్వలేదని బీఆర్ఎస్ పేర్కొంటున్నది.